


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 265 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం, 26, ఆగస్టు 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రాష్ట్ర రాజకీయాల్లో.. రగడ !




తెలంగాణ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలు రాష్ట్ర ప్రజలను కలవరపెడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోని విభేదాలను పరిష్కరించాల్సిన నాయకత్వమే వాటిని మరింత పెంచేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని పలువురు నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నప్పటికీ కొందరిపై మాత్రమే క్రమశిక్షణ చర్యల అంశం తెరపైకి రావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి మంత్రులను బర్తరఫ్ చేయడం, సస్పెండ్ చేయడం వంటి అధికారాలు లేవని, విచారణ అనంతరం ఏఐసీసీకి నివేదిక సమర్పించడమే దాని పరిధి అని అన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా పార్టీ అధిష్ఠానం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం, బీసీల ప్రాతినిధ్యంపై విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపులు, అధికార దుర్వినియోగం, అంతర్గత విభేదాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. మీడియా వాస్తవాలను ప్రజల ముందుంచే బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, జర్నలిస్టులు ప్రజా ప్రయోజనాలను కాపాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వార్థాలకు అతీతంగా పనిచేయాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు. - హైదరాబాద్, జై భీమ్ డెస్క్

2

సొంత గూటిలో వింత కూతలు

రాష్ట్ర ప్రజలను కలవర పెడుతున్న కాంగ్రెస్ పార్టీ

రాజకీయ పార్టీలు కక్ష సాధింపులకు పాల్పడుతున్నాయి

తెలంగాణ ప్రభుత్వానికి మంత్రిని బర్తరఫ్ చేసే హక్కు లేదు

రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక రూపంలో ఏఐసీసీకి సిఫారసు మాత్రమే చేస్తుంది

ముఖ్యమంత్రిని రాష్ట్రంలో ఇంకెవరూ విమర్శించలేదా ?

అంతర్గత గొడవలతో ఆగం అవుతున్న కాంగ్రెస్ పార్టీ

కొండా సురేఖపై కక్ష సాధింపులకు రాష్ట్ర ఇన్చార్జి మంత్రే కారణమా ?

మహిళా మంత్రిపైకి సీఎంను రెచ్చగొడుతున్నది ఎవరు

బీసీల ఉనికిని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో 80 శాతం రెడ్డిలే

సామాజిక న్యాయం అంటే సీఎం వద్ద నాలుగు మంత్రి పదవులు ఉండాలా ?

పేరు అభివృద్ధి తీరు అణిచివేత రాష్ట్ర రాజకీయాలు ప్రజా వ్యతిరేకం : డాక్టర్ బరిగెల శివ







# ఆదర్శవంతులు అరుదుగా లభిస్తారు


తెలంగాణ బార్ కౌన్సిల్ సెక్రటరీ నాగలక్ష్మితో ఆత్మీయ సంభాషణ

న్యాయ రంగంపై విలువైన ఆలోచనల పంచుకోలు

న్యాయవాదుల సంక్షేమంపై చర్చ

రాజ్యాంగ పరిరక్షణే ప్రధాన లక్ష్యమని వెల్లడి

"రాజ్యాంగమే రక్షణ.. న్యాయమే మార్గం"



**హైదరాబాద్, ఆగస్టు 25 (జై భీమ్ డెస్క్):**

రాజ్యాంగ విలువలు నిత్యం వెలుగొందడానికి ఆయుపట్టులా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వ్యవస్థను పూర్తి స్థాయిలో విశ్వసించాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. మంగళవారం తెలంగాణ బార్ కౌన్సిల్ సెక్రటరీ నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి బార్ కౌన్సిల్ నూతన సభ్యత్వంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయ రంగం, న్యాయవాదుల సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై విలువైన ఆలోచనలు పంచుకున్న ఆత్మీయ సంభాషణ సందర్భంగా అద్భుతమైన విలువలు తెలుసుకున్నానని, ఈ ఆత్మీయ క్షణం శాశ్వతంగా నిలిచిపోతుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. "రాజ్యాంగమే రక్షణ.. న్యాయమే మార్గం" అంటూ నినాదించారు. డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్, కాబోయే లాయర్.

# సచివాలయంలో సీఎం భద్రతా లోపం

ఫస్ట్ ఫ్లోర్‌లో ఆగిన లిఫ్ట్‌తో కలకలం

మీడియా సమావేశానికి వెళ్తుండగా ఘటన

సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇతర నేతలు

భద్రతా లోపంపై అధికారుల ఆరా

సీఎస్‌ఓపై ఈఎస్డబ్ల్యూ అధికారుల ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 25 (జై భీమ్ న్యూస్):**



తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి భద్రతా లోపం బయటపడింది. నిన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని 29వ నంబర్ మీడియా హాల్‌లో సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరయ్యేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర నేతలు లిఫ్ట్‌లో బయలుదేరారు. అయితే గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆగాల్సిన లిఫ్ట్ అనూహ్యంగా ఫస్ట్ ఫ్లోర్‌లో ఆగింది. దీంతో సీఎం నేరుగా 32వ నంబర్ గదికి వెళ్లారు. అనంతరం మెట్ల మార్గంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని మీడియా హాల్‌కు చేరుకున్నారు. ఈ ఘటనతో సీఎం సెక్యూరిటీపై అధికారులు ఆరా తీశారు. భద్రతా లోపంపై సచివాలయ సీఎస్‌ఓపై ఈఎస్డబ్ల్యూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం



స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

7

## పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

తాజాగా తులనికి రూ 220 మాత్రమే తగ్గదల

అంతర్జాతీయ ఒడిదుడుకుల

పేరుతో కొనసాగుతున్న ధరలు

7

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# అడ్వకేట్‌గా పదహారు సంవత్సరాల ప్రస్థానం పూర్తి

**న్యాయవాద వృత్తిలో నిస్వార్థ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్**

**ఎల్‌బీనగర్(జై భీమ్ న్యూస్)**



న్యాయవాది వృత్తిని చేపట్టి పదహారు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ హైకోర్టు న్యాయవాది డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ తన న్యాయవాద ప్రస్థానాన్ని, తనకు సహకరించిన వారందరినీ స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని న్యాయ పరిపాలన--ప్రాసిక్యూషన్ విభాగం ద్వారా 2011 నుంచి 2014 వరకు మూడు సంవత్సరాల పాటు శిక్షణ పొందడం తన న్యాయవాద జీవితంలో ఎంతో కీలకమైన అనుభవమని డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణ పొందడం ద్వారా న్యాయవాద వృత్తిలో మరింత పరిజ్ఞానం, అనుభవం సంపాదించుకునే అవకాశం లభించిందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో నిస్వార్థంగా సేవలందించేందుకు తనను ప్రోత్సహించిన అప్పటి రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆలూరు గంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన వృత్తి ప్రస్థానంలో ఆయన అందించిన సహకారం, ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల నుంచి పీహెచ్‌డీ పూర్తి చేయడం తన విద్యా ప్రస్థానంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విస్తృతంగా న్యాయవాద వృత్తిని కొనసాగించేందుకు అవసరమైన అడ్వకేట్ ఆన్ రికార్డ్ (ఏఓఆర్) పరీక్షకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. న్యాయవాద వృత్తి అనేది కేవలం ఉపాధి కోసం చేసే వృత్తి కాదని, న్యాయం కోసం పోరాడే బాధ్యతాయుతమైన సేవా రంగమని డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, న్యాయ సూత్రాలను గౌరవిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. తన న్యాయవాద ప్రస్థానంలో సహకరిస్తున్న న్యాయవాద సోదర సోదరీమణులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, తనను ఆదరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తనపై ఇదే విధమైన ఆదరాభిమానాలు, సహాయ సహకారాలు కొనసాగించాలని కోరారు. పదహారు సంవత్సరాల న్యాయవాద ప్రస్థానం పూర్తి చేసుకుని, విద్యా సాధనతో పాటు సుప్రీంకోర్టు న్యాయవాద వృత్తిలో మరో కీలక అడుగు వేసేందుకు సిద్ధమవుతున్న డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్‌కు పలువురు న్యాయవాదులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి ప్రక్రియ వేగవంతం చేయాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**హైదరాబాద్, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**



కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన భూ విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని ఎంపీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం భూమి మార్పిడి ప్రక్రియను పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీ విజ్ఞప్తి చేశారు. కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని డా. కడియం కావ్య తెలిపారు. రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని ఆమె కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

# రాష్ట్ర "రాజకీయాల్లో" రగడ

**సొంత గూటిలో వింత కూతలు**
**రాష్ట్ర ప్రజలను కలవర పెడుతున్న కాంగ్రెస్ పార్టీ**
**రాజకీయ పార్టీలు కక్ష సాధింపులకు పాల్పడుతున్నాయి**
**తెలంగాణ ప్రభుత్వానికి మంత్రిని బర్తరఫ్ చేసే హక్కు లేదు**
**రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక రూపంలో ఏఐసీసీకి సిఫారసు మాత్రమే చేస్తుంది**
**ముఖ్యమంత్రిని రాష్ట్రంలో ఇంకెవరూ విమర్శించలేదా ?**
**అంతర్గత గొడవలతో ఆగం అవుతున్న కాంగ్రెస్ పార్టీ**
**కొండా సురేఖపై కక్ష సాధింపులకు రాష్ట్ర ఇన్చార్జి మంత్రే కారణమా?**
**మహిళా మంత్రిపైకి సీఎంను రెచ్చగొడుతున్నది ఎవరు**
**బీసీల ఉనికిని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో 80 శాతం రెడ్డిలే**
**సామాజిక న్యాయం అంటే సీఎం వద్ద నాలుగు మంత్రి పదవులు ఉండాలా ?**
**పేరు అభివృద్ధి తీరు అణిచివేత రాష్ట్ర రాజకీయాలు ప్రజా వ్యతిరేకం**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఉరకలాడుతుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.బీసీ మహిళా మంత్రి కొండ సురేఖను మానసికంగా ఇబ్బంది పెట్టడం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన బీసీ నేతలను రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పావులుగా వాడుకుంటుందని సూటిగా ప్రశ్నించారు.ఇంకా రెండు సంవత్సరాల పైబడి ప్రభుత్వ కాలపరిమితి ఉంటుండగా ఏఐసిసి ప్రమేయం లేకుండా పరకాల నియోజకవర్గ సీటును ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కేటాయిస్తూ బహిరంగ సభలో సీఎం ప్రకటించడం ముమ్మాటికి రాజకీయ దుమారాన్ని లేపిందని గుర్తుచేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సమావేశాలు రాజకీయ కార్యక్రమాలు ప్రజాభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి కొండా సురేఖ ప్రాధాన్యతను పూర్తిస్థాయిలో తగ్గిస్తున్నప్పటికిని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రజల అభివృద్ధి దృష్ట్యా మహిళా మంత్రి మౌనాన్ని ప్రదర్శించిందని అభిప్రాయపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారాలతో ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించాడని హైదరాబాదులోని తనకు ఉండబడిన విలాసవంతమైన నివాసంలో కేంద్ర ప్రభుత్వం ఈడి దాడులు నిర్వహించిందని పెద్ద మొత్తంలో నగదు సొమ్మును పట్టుకున్నట్లుగా అప్పట్లో వచ్చినటువంటి వార్తలు పూర్తిస్థాయిలో చర్చాంశంగా మారగా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ పొంగులేటి పై కనీసం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై లెక్కలేనని సార్లు బహిరంగంగా విమర్శలు చేస్తున్నప్పుడు ఇప్పటివరకు ఎందుకు తనపై చర్యలు చేపట్టలేదు అంటూ సూటిగా నిలదీశారు.రాష్ట్రంలో ఇంచుమించు 60 శాతానికి పెరిగిన బీసీలలో ఒకే ఒక్క మహిళా మంత్రి కొండా సురేఖను రాజకీయ బలి పశువును చేయడం కోసం ఉరకలేస్తున్న నాయకులందరూ రెడ్ల సామాజిక వర్గానికి చెందిన వారేనని మండిపడ్డారు.మొన్నటికి మొన్న గోదావరి ప్రాంతంలో లెక్కకు మించిన ఇసుక దందాను చేయడంతో పాటు,వేల సంఖ్యలో క్యూబిక్ మీటర్స్ ఇసుకను తోడుకొని వ్యాపారానికి పాల్పడిన ఇద్దరు మంత్రులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు అంటూ సూటిగా ప్రశ్నించారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై లేని అభియోగానికి తెరలేపిన నాయకుడెవడంటూ ప్రశ్నించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణిపై తప్పుడు ఆరోపణలు చేయించింది ఎవరంటూ సూటిగా నిలదీశారు.రాష్ట్రంలో మంత్రి పదవులు ఆశిస్తున్న కొంతమంది కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పావులు కదుపుతూ....రాజకీయ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నప్పటికిని ప్రభుత్వం వాళ్లను మందలించకుండా చర్యలు తీసుకోకుండా ఎందుకు వదిలేస్తుందంటూ సూటిగా తీశారు.

**క్రమశిక్షణ కమిటీ పరిధిలు ఎంత......!**




రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, అధికార పరిణామాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ వాళ్ళ పరిధిలోనికి వస్తున్న వినతి పత్రాలను విచారిస్తూ సమగ్ర విచారణ చేస్తూ చర్యలు తీసుకునే క్రమంలో నివేదికల ఆధారంగా ఆధారాలను పొందుపరుస్తూ నేరుగా జాతీయ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి నివేదిక ద్వారా తెలపడం మట్టికే రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ హక్కులు కలిగి ఉంటాయని అదే క్రమంలో నేరుగా మంత్రులను గాని ఎమ్మెల్యేలను గాని క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేసే హక్కులతోపాటు, భర్తరఫ్ చేసే స్థాయి గాని,తొలగించే సూపర్ పవర్స్ గాని రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఉండవన్నది రాష్ట్ర ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వాన్ని పరిపాలిస్తుండగా ప్రతిపక్షాలు గాని ప్రజా సంఘాలు గాని నిరుద్యోగ సంఘాలు గాని ఉద్యోగ సంఘాలు గాని విద్యార్థి సంఘాలు గాని కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శిస్తున్న సందర్భంలో వాటిని జాతీయ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఎందుకు నివేదించలేకపోతున్నారంటూ సూటిగా ప్రశ్నించారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు, ప్రతిపక్షాలు, ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలుతో అణిచివేతలతో దాడులతో అక్రమ కేసులతో నిర్బంధించబడుతున్నారంటూ వాళ్లందరూ గొంతు చింపుకొని ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికిని ఏఐసిసి క్రమశిక్షణ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పటివరకు కనీసం మందలించిన దాఖలాలు లేవని అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర పరిపాలనపై సంవత్సరానికి ఒకసారి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విషయాలను సమకూర్చుకొని నివేదిక రూపంలో ఏఐసీసీకి పంపించడం వల్ల రాష్ట్ర పరిస్థితులను రాష్ట్ర పరిపాలన పద్ధతులను ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు సరిదిద్దే ఆస్కారాలు ఉండేవని గుర్తు చేశారు.

**సీఎం రేవంత్ పాలనలో రాష్ట్ర బాగోగులు..**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ఏకీకృత, కృతనిశ్చయంతో విరోచితంగా పోరాడి పాటుపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించిందన్న నిజాన్ని తెలంగాణ ప్రజలు పూర్తి విశ్వాసంతో నమ్మారని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ ఏర్పాటు సమయంలో నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగాలు కల్పిస్తుందన హామీలు ఇస్తూ 30 లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి,గ్రూప్ 1 నియామక ప్రక్రియలో క్రింది స్థాయి కోర్టు తీర్పుకు పై స్థాయి కోర్టు ద్వారా మధ్యస్థ ఉత్తర్వులను అందుకొని కోర్టు కేసు పూర్తికాకముందే ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారని వాటిని ఏ ఒక్క నాయకుడు ప్రశ్నించలేకపోయారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2016కు సంబంధించిన ఓటుకు నోటు కేసు సుప్రీంకోర్టు ద్వారా వెలుగులోనికి వచ్చిందని కేసు విచారణలో భాగంగా మొదటి నుండి కేసు విచారణ కొనసాగిస్తామంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెల్లడించడం రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో ఒకసారిగా కలవరం లేపిందన్నారు.అలాంటి పరిస్థితులను పరిగణలోనికి తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిని కేసు విచారణ పూర్తయ్యేంతవరకు సీఎం పదవి నుండి తప్పించే సాహసం రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ గాని ఏఐసిసి క్రమశిక్షణ కమిటీ గాని చేయగలవా అంటూ సూటిగా ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కోసం సచివాలయం నుండి కేటాయించబడుతున్న నిధులను సీఎం అనుకూలమైన వర్గాలకు మాత్రమే ఎక్కువగా కేటాయిస్తూ అనుకూలంగా లేని వర్గాలకు అభివృద్ధి ఆటంకాలను సృష్టిస్తున్నారని రాష్ట్రంలో చాలాచోట్ల ప్రజలు ప్రభుత్వాపై చివాట్లు పెడుతున్నారు.ముఖ్యమంత్రి పదవిని కాకుండా ఇతర ప్రధానమైన మంత్రిత్వ శాఖలను తన వద్ద పెట్టుకొని రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మోసగిస్తున్నాడంటూ రాజకీయ విశ్లేషకులు, రాజకీయ పండితులు, నిరుద్యోగులు, ఉద్యోగ సంఘాలు చాలా సందర్భాల్లో బహిరంగంగా వెల్లడిస్తున్నప్పటికిని రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అట్టి సందర్భాలపై ఇప్పటివరకు మాట్లాడలేకపోవడం విచారకరమన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖ, హోమ్ శాఖ, పరిపాలన శాఖ, మున్సిపల్ శాఖలు సీఎం రేవంత్ రెడ్డి చేతిలో ఉన్నాయని వాటి పరిస్థితి ఏ విధంగా ఉన్నాయో రాష్ట్రంలోని అర్బన్ పరిధిలోని ప్రాంతాలను,రాష్ట్రంలో రూరల్ పరిధిలోని ప్రాంతాలను,రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి రూపంలో పారదర్శక కోణాన్ని పరీక్షించినప్పుడు పూర్తిగా తెలుస్తుందన్నారు.ఒకానొక సందర్భంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకుడు రాహుల్ గాంధీ బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాల్లోని కొంతమంది ప్రధాన నేతలను ప్రస్తావిస్తూ బిజెపి పార్టీకి కొవర్టులుగా పనిచేస్తున్న నాయకులను జాతీయ కాంగ్రెస్ పార్టీ గమనిస్తుందని వాళ్లందరిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సందర్భాలను రాష్ట్ర ప్రజలు జ్ఞాపకం చేసుకుంటున్నారన్నారు.ఒక మహిళా మంత్రి అని చూడకుండా అనునిత్యం వేధింపులకు గురిచేస్తూ తన శాఖ పరిధిలో ఇతరులు తల దూర్చేలా చేస్తూ ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సురేఖ సంబంధించిన ప్రతి అంశంలో తలదూరుస్తూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా హెచ్చరిస్తున్నట్లు గుర్తు చేశారు.సామాన్య స్థాయి నుండి అసాధారణ శక్తులుగా ఎదుగుతున్న కాంగ్రెస్ నేతలు లెక్కలేని వ్యాపారాలకు పాల్పడుతూ ప్రజాసేవను విడమరుస్తున్నారని, విస్మరిస్తున్నారని రాష్ట్ర ప్రజలంతా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తుండగా వాటిని ఏమి పట్టించుకోకుండా అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందంటూ ప్రచారాలు చేసుకోవడం మారుమోగిపోతుందన్నారు. దేశాన్నైనా, రాష్ట్రాన్నైనా,పూర్తిస్థాయిలో శాసిస్తున్నది మాత్రం అధికారంగా ఎదిగిన నాయకులేనంటూ అధికారం అడ్డం పెట్టుకొని ప్రజలను మోసగించడం అనేది మనస్సాక్షిని మోసగించుకోవడం, ప్రభుత్వాలను మోసగించడం, పరిపాలనను మోసగించడం, లాంటిదేనని వాటిని ఇకనైనా మానుకోకపోతే మానుకోకపోతే కాలం సంపూర్ణతను కాలం వేసే కఠినమైన పరిస్థితులను ఎదుర్కొక తప్పదంటూ హెచ్చరించారు.ముఖ్యంగా రాష్ట్ర పరిస్థితులను చక్కబెట్టడం కోసం మీడియా క్రియాశీలక పాత్ర పోషించాల్సింది పోయి సత్యాన్ని అసత్యంగాను అసత్యాలను సత్యం గాను చిత్రీకరించడం కోసం ఉరుకులాడుతున్నట్లుగా తెలంగాణ ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని అలాంటి దుర్మార్గమైన స్థితికి మీడియా చేరిపోవడం చాలా బాధాకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సీనియర్ జర్నలిస్టులు ప్రతి జిల్లాలో జర్నలిజంపై రాష్ట్ర పరిస్థితులపై ఆయా ప్రెస్ క్లబ్ల సమక్షంలో అవగాహన సదస్సులు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి జర్నలిజాన్ని పూర్తిస్థాయిలో రక్షించుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రజాభివృద్ధి దృష్ట్యా దిక్కుమాలిన రాజకీయాలకు ఏ నాయకుడు పాల్పడకూడదని వ్యక్తిగత స్వార్థం కోసం రాజకీయాలను వాడుకొని ఆస్తులు సంపాదించగలరేమోగాని ప్రజల మనసులను, ప్రజల విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లో సంపాదించుకోలేరన్న సంగతిని గుర్తుంచుకోవాలని మరొకసారి గుర్తు చేశారు.నిజానిజాలు ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కూటమి ప్రధాన రాజకీయ నేత తెలంగాణ రాష్ట్రాన్ని శాసించే విధంగా పావులు కదుపుతున్నాడని,తెలంగాణ రాష్ట్ర పరిపాలనను తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తూ ఇప్పటికి హైదరాబాదులోనే తిష్ట వేస్తున్నారని మండి పడ్డారు.రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి మేధావులకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఐటీఐ హనుమకొండలో మూడో విడత ప్రవేశాలు

**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ హనుమకొండలో 2026--27 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం మూడో విడత వాక్-ఇన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు ప్రభుత్వ ఐటీఐ హనుమకొండ ప్రిన్సిపాల్ ఇసారాప్ సురేందర్ తెలిపారు. ఐటీఐలో ఎలక్ట్రానిక్ మెకానిక్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, వెల్డర్ తదితర ట్రేడ్లతో పాటు ఆధునిక సాంకేతిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైన్ (ఎఫ్ఈఎం), ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించిన కోర్సులతో పాటు డ్రోన్ టెక్నీషియన్ (6 నెలలు), ఐఓటీ (1 సంవత్సరం) వంటి కొత్త కోర్సుల్లోనూ ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, 2026 ఆగస్టు 1 నాటికి కనీసం 14 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. గరిష్ఠ వయోపరిమితి లేదన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఒకే దరఖాస్తుతో రాష్ట్రంలోని ఏదైనా ఐటీఐ/ఏటీసీకి వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. మొదటి, రెండో విడతల్లో సీట్లు పొందని అభ్యర్థులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు ఊఙ.వశ్రీఖఅస్త్రుఱు.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ప్రవేశ సమయంలో ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ/బోనఫైడ్ సర్టిఫికెట్, టీసీ, ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ సెట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తీసుకురావాలని సూచించారు. దరఖాస్తులో తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా వివరాల్లో మార్పులు ఉన్నా సీటు రద్దయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని ఐటీఐలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.





# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి






**మంత్రి కొండా సురేఖ**
**రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక వనమహోత్సవం**

**వరంగల్, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ పరిధిలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని మొక్కలు నాటారు. వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, భవిష్యత్ తరాల కోసం ప్రకృతి సంపదను కాపాడాల్సిన అవశ్యకతను వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనలను మంత్రి సురేఖ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, సమాజంలోనూ చైతన్యం తీసుకురావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. పచ్చదనం పెంపు ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్





**రూ.1.25 కోట్ల విలువైన 251 కిలోల గంజాయి స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్**

**వరంగల్, 25 ఆగస్టు 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడంతో పాటు గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా దామెర పోలీసులు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ. 1.25 కోట్ల విలువైన 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రూ.9 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ ఆధ్వర్యంలో దామెర పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన ముదిగొండ నాగేశ్వర్‌రావు (55) సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నాగేశ్వర్‌రావు తనకున్న నెట్‌వర్క్ ద్వారా ఒడిశా రాష్ట్రానికి చెందిన రమేష్, సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వ్యక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి అందిన సమాచారంతో అతని ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహించగా భారీగా గంజాయి నిల్వ ఉన్నట్లు గుర్తించి మొత్తం 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలింపునకు ఉపయోగించినట్లు భావిస్తున్న ద్విచక్ర వాహనం, రూ.9 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 1.25 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. విచారణలో గంజాయి కొనుగోలు, సరఫరా, విక్రయాలకు సంబంధించి మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నాగేశ్వర్‌రావు నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు అనుమానిస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై తెలంగాణ పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గంజాయి విక్రయాలు, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసీపీ సతీష్‌బాబు, శాయంపేట సీఐ సుధాకర్‌రెడ్డి, ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్ఐ వీరభద్రరావు, శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్, పరకాల ఎస్ఐ రఘుపతి, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు దామెర, శాయంపేట పోలీసు సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, గంజాయి సరఫరా, విక్రయాలపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో నిరంతరం నిఘా కొనసాగుతోందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు ఎంతటి నెట్‌వర్క్ కలిగి ఉన్నా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 251 కిలోల భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకోవడం ద్వారా అక్రమ రవాణాదారులకు స్పష్టమైన హెచ్చరిక ఇచ్చామని, ఈ కేసులో వెలుగులోకి వచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఇతర రాష్ట్రాల్లో ఉన్న సరఫరాదారులు, కొనుగోలుదారులపై కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలు కూడా మత్తు పదార్థాల నిర్మూలనలో పోలీసులకు సహకరించాలని, తమ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు, సరఫరా లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారాన్ని అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు. భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అంతర్‌రాష్ట్ర సరఫరా నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక వివరాలను రాబట్టడం పోలీసులకు ముఖ్యమైన విజయంగా అధికారులు పేర్కొన్నారు.

## శ్రీశైలం బోర్డు పలు కీలక నిర్ణయాలు

**శని,ఆదివారాల్లో సర్వదర్శనం నిలిపివేత**
**భక్తులు వేచి ఉంటేదా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణం**

**శ్రీశైలం,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

మంగళవారం జరిగిన శ్రీశైలం దేవస్థానంలో 10వ ట్రస్ట్ బోర్డు సమావేశంలో పూలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు 18 అంశాలను చర్చలో పెట్టింది. 15 అంశాలకు ఆమోదం తెలపగా.. 3 అంశాలు వాయిదా పడ్డాయి. సమావేశం అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ.. 'భక్తుల సౌకర్యార్థం శని, ఆది, సోమవారాలలో స్పర్శదర్శనాన్ని నిలుపుదల చేశాం. భక్తుల సౌకర్యార్థం 12 వేల మంది వేచి ఉండేలా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం. శ్రీశైల దక్షిణ ద్వారమైన జ్యోతిస్సిద్ధవట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు సిద్ధవటంలో నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమం చేస్తాం. 2026 -27 ఏడాదికి సంబంధించి దేవస్థాన జమా ఖర్చులు పరిశీలన జరుగుతుంది. 19 లక్షల రూపాయలతో శివసేవకుల వసతిలో పరుపులు, దిండ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. 9.20 లక్షల రూపాయలతో గణేశసదన్, రింగ్‌రోడ్డు సెంట్రల్ పార్కింగ్‌లో సిమెంట్ కాంక్రీట్ ఎ÷-లోరింగు వేయాలని నిర్ణయించాం. 32 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ మరమ్మతులు, ఎ÷-లోరింగ్ పనులు చేయాలని తీర్మానించాం. భక్తులు సమర్పించే వస్త్రాల స్వీకరణకు ఆలయంలో వస్త్రాల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం' అని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**నగరంలో హెవీ వెహికల్స్ పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాల గుర్తింపు**
**రహదారులపై ఎడ్జ్ లైన్లు, మార్కింగ్ స్పష్టంగా కనిపించేలా చర్యలు**
**బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు**






**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. హెవీ వెహికల్స్, ప్రైవేట్ బస్సులను నగరానికి వెలుపల ప్రత్యేక ప్రదేశాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఈఈ దేవిక జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రైవేట్ బస్సులు, టాక్సీ వాహనాలను రోడ్ల పక్కన నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానాల్లో వాహనాలను నిలిపేలా మున్సిపల్, కుడా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, రహదారులపై ఎడ్జ్ లైన్లు, లైన్ మార్కింగ్ స్పష్టంగా కనిపించేలా చూడాలని అన్నారు. వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయకుండా నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులపై విద్యుద్దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని అనువైన ఆసుపత్రులకు తరలించేలా అత్యవసర వాహనాల డ్రైవర్లు, బ్లూకోల్ట్స్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాద ప్రాంతాల నుంచి బాధితులను వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రత్యేక మ్యాపింగ్ చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని అన్నారు. హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద రహదారి వెడల్పు చేసినందున రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోతననగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్లను ఆనుకుని హెవీ వెహికల్స్, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ నగరానికి దూరంగా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వాహన యజమానులతో అధికారులు మాట్లాడి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలోని ఫుట్‌పాత్‌ల ఆక్రమణల కారణంగా పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. స్ట్రీట్ వెండర్ల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని, వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ విక్రయాలు నిర్వహించకుండా వెండింగ్ జోన్లలోనే వ్యాపారం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వినాయక విగ్రహాల విక్రయాలను ప్రధాన రహదారుల పక్కన కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఖాళీ మైదానాల్లో నిర్వహించేలా ప్రత్యేక ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్లు ఎన్. రవి, శేషాద్రి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఆర్అండ్‌బీ ఎన్‌హెచ్ ఈఈ కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారులు, రవాణా, పోలీస్, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీజీ రెండో సెమిస్టర్ పరీక్ష వాయిదా

**హన్మకొండ, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**




తెలంగాణ హైకోర్టు ప్రాసెస్ సర్వర్ పరీక్షల నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ రెండో సెమిస్టర్ పరీక్షను వాయిదా వేసింది. ఆగస్టు 29న నిర్వహించాల్సిన పరీక్షను సెప్టెంబర్ 2న నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన పరీక్షకు సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష సమయాల్లో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. మిగతా పీజీ పరీక్షలు ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు పరీక్షల మార్పును గమనించి సహకరించాలని పరీక్షల నియంత్రణ అధికారి సూచించారు. పరీక్షలకు సంబంధించిన మరిన్ని వివరాలను కాకతీయ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.kakatiya.ac.inలో పొందవచ్చని తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఓరియెంటేషన్ కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి బాటలు

డాక్టర్ అనితా రెడ్డి






**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా అవగాహన కల్పించేందుకు ఓరియెంటేషన్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. లాల్ బహదూర్ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియెంటేషన్ ఫర్ ఫ్రెషర్స్--ఇండక్షన్ ప్రోగ్రామ్'లో భాగంగా లైఫ్ స్కిల్స్, యాంటీ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అనితా రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక ఓరియెంటేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల్లోని భయాన్ని తొలగించి, స్నేహపూర్వకమైన, సురక్షితమైన వాతావరణంపై భరోసా కల్పిస్తాయని తెలిపారు. ఓరియెంటేషన్ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు. విద్య విలువ, జీవితం విలువను తెలుసుకుని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని కష్టపడి చదవాలని సూచించారు. చదువును కేవలం పట్టా కోసం కాకుండా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు నిచ్చెనగా ఉపయోగించుకోవాలని ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులతో ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇస్తూ పలు సలహాలు, సూచనలు అందించారు. ఎవరైనా వేధింపులకు, ఇబ్బందులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా స్పందించి సమస్యను ఎదుర్కొనే స్థాయికి ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి సూచించారు. యాంటీ ర్యాగింగ్ నిబంధనలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి రక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో మంచి విలువలు, నడవడిక, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల సాధనకు 27న మహా ధర్నా



**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఎన్జీఓల సంఘం (టీఎన్‌జీఓ) జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా ధర్నాలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఉద్యోగులు పాల్గొనేందుకు అనుమతి కల్పించాలని కోరుతూ మంగళవారం జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపెల్లి జోనాను జేఏసీ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, జీఓ నెం.25 నవంబర్, జీఓ నెం.190ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఉద్యోగుల వేతనాల నుంచి నెలల తరబడి కోతలు విధించడం సరికాదని జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. టీఎన్‌జీఓ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొననున్నట్లు తెలిపారు. జీడబ్ల్యూఎంసీ ఉద్యోగులు, సిబ్బంది కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగుల హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# హసన్‌పర్తిలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ బుకింగ్





**నాగారం, ముచ్చెర్లలో ప్రక్రియను పరిశీలించిన వ్యవసాయ అధికారి**

**హసన్‌పర్తి, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

వానాకాలం పంటల సాగు వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ బుకింగ్ (డీసీబీ) ప్రక్రియ హసన్‌పర్తి మండలంలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా గ్రామాల్లో నియమించిన వాలంటీర్లు రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి అనురాధ నాగారం, ముచ్చెర్ల గ్రామాల్లో జరుగుతున్న డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైతుల పొలాలను సందర్శించి పంటల వివరాలను నమోదు చేస్తున్న వాలంటీర్ల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ రైతు పేరు, పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పంటల వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదయ్యేలా వాలంటీర్లకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నామని చెప్పారు. రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను వాలంటీర్లకు అందించి, డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో సరైన సమాచారం నమోదయ్యేలా సహకరించాలని ఆమె కోరారు. నమోదులో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా సేకరించే వివరాలు పంటల ప్రణాళిక, ప్రభుత్వ వ్యవసాయ కార్యక్రమాల అమలు, రైతులకు అందించే సేవలు, భవిష్యత్ వ్యవసాయ విధానాల రూపకల్పనకు ఉపయోగపడతాయని అనురాధ తెలిపారు. రైతులందరూ పంటల వివరాల నమోదులో వ్యవసాయ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో హాస్టల్ యజమానులకు టోకరా.. సైబర్ నిందితుడి అరెస్ట్

**రూ.36.99 లక్షల మోసం వెలుగులోకి..**
**23 కేసులు, 6 సైబర్ ఫిర్యాదుల్లో నిందితుడి ప్రమేయం.. రూ.13.09 లక్షలు నిలిపివేత**

**హన్మకొండ, 25 ఆగస్టు 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఆహార సరఫరా అవకాశాల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న అంతర్‌జిల్లా సైబర్ నిందితుడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా నిందితుడి మోసాల వివరాలను పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ వెల్లడిస్తూ.. ప్రముఖ ఐటీ సంస్థ ప్రతినిధినంటూ పరిచయం చేసుకుని, ఆ సంస్థ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసే క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన నేర సంఖ్య 461/2025, భారతీయ న్యాయ సంహితలోని 318(4) సెక్షన్, సమాచార సాంకేతిక చట్టంలోని 66-డి సెక్షన్ కింద నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయగా, తెలంగాణలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన మోసపూరిత కేసుల్లో అతని ప్రమేయం బయటపడిందని తెలిపారు. నిందితుడు హాస్టళ్ల బోర్డులపై ఉన్న మొబైల్ నంబర్లను సేకరించి, వివిధ ఫోన్ నంబర్ల ద్వారా హాస్టల్ యజమానులను సంప్రదించేవాడని చెప్పారు. తాను ప్రముఖ సంస్థ ఉద్యోగినని లేదా ఆ సంస్థ ప్రతినిధినని చెప్పి, సంస్థ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసేందుకు క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించేవాడని తెలిపారు. అనంతరం ఒప్పంద రుసుములు, నమోదు రుసుములు, క్యాటరింగ్ సామగ్రి కొనుగోలు, ఇతర ఖర్చుల పేరుతో బాధితుల నుంచి బ్యాంకు ఖాతాలు లేదా డిజిటల్ చెల్లింపుల ద్వారా డబ్బులు బదిలీ చేయించుకునేవాడని, డబ్బులు అందుకున్న తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం లేదా ఫోన్ నంబర్ మార్చడం ద్వారా బాధితులకు అందుబాటులో లేకుండా పోయేవాడని వివరించారు. కొన్ని సందర్భాల్లో ఇతరుల డిజిటల్ చెల్లింపు ఖాతాలను ఉపయోగించి, అవి సంస్థ సిబ్బందికి సంబంధించిన ఖాతాలంటూ తప్పుడు సమాచారం ఇచ్చి డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. వసూలు చేసిన డబ్బులో కొంత మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంతో పాటు, మరికొంత మొత్తాన్ని ఆన్‌లైన్ ఆటల్లో కోల్పోయినట్లు పోలీసులు గుర్తించారని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 10 కేసుల్లో నిందితుడి ప్రమేయం గుర్తించగా, ఖమ్మం, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్,




హైదరాబాద్ జిల్లాల్లో మరో 7 కేసులు వెలుగులోకి వచ్చాయని కమిషనర్ తెలిపారు. నమోదైన కేసుల్లో మొత్తం రూ.33,33,950 నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.12,40,657 మొత్తాన్ని పోలీసులు నిలిపివేశారని చెప్పారు. అదనంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు కాకుండా సైబర్ నేరాల ఫిర్యాదు కేంద్రంలో నమోదైన మరో 6 ఫిర్యాదుల్లో రూ.3,65,050 నష్టం జరిగినట్లు గుర్తించగా, అందులో రూ.68,430 మొత్తాన్ని నిలిపివేశామని తెలిపారు. అన్ని కేసులు, సైబర్ ఫిర్యాదులను కలిపి మొత్తం రూ.36,99,000 నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.13,09,087 మొత్తాన్ని నిలిపివేయడంలో పోలీసులు సఫలమయ్యారని ఎన్. శ్వేత ఐపీఎస్ వెల్లడించారు. నిందితుడిని మహమ్మద్ షబ్బీర్ అలియాస్ కిరణ్ కుమార్ అలియాస్ శ్రీకాంత్ రెడ్డి అలియాస్ నర్సింహారెడ్డి (44)గా గుర్తించామని తెలిపారు. ఇతను సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడని, హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఇతను ప్రస్తుతం హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ రామ్‌రెడ్డి నగర్‌లో నివసిస్తున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి మూడు మొబైల్ ఫోన్లు, మూడు సిమ్ కార్డులు, రెండు బ్యాంకు పాస్‌బుక్స్, ఒక చెక్‌బుక్, రెండు ఏటీఎం కార్డులు, ఒక డైరీ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసును హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేశారని తెలిపారు. దర్యాప్తులో ఎం. కిరణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ 1229; కె. రమణకర్, పోలీస్ కానిస్టేబుల్ 1413; డి. రవి, హోంగార్డు 701; డి. కారుణ్య, మహిళా పోలీస్ కానిస్టేబుల్ 3272; మహమ్మద్ సల్మాన్ పాషా తదితరులు కీలకంగా పనిచేశారని తెలిపారు. క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఉద్యోగాలు లేదా వ్యాపార అవకాశాల పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ సూచించారు. కంపెనీ పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే సంబంధిత సంస్థ అధికారిక ఫోన్ నంబర్లు లేదా అధికారిక సమాచార వనరుల ద్వారా వివరాలను నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని తెలిపారు. ఒప్పందం, నమోదు, ముందస్తు చెల్లింపు, సామగ్రి కొనుగోలు వంటి పేర్లతో తెలియని వ్యక్తులు సూచించిన బ్యాంకు ఖాతాలు లేదా డిజిటల్ చెల్లింపు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930కు ఫోన్ చేసి, లావాదేవీల వివరాలు, మొబైల్ నంబర్లు, సందేశాలు, చెల్లింపు రసీదులు తదితర ఆధారాలను భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు కేంద్రం ద్వారా ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## ఉచిత పథకాలకు తాను వ్యతిరేకం

**వాటితో ఆర్థికంగా తీరని నష్టం**
**విద్యావైద్యంలనేఉచితంగా ఇవ్వాలి**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**నెల్లూరు,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

మరోసారి ఉచిత పథకాలపై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పేశారు వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. నెల్లూరు జిల్లా వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వెంకయ్య నాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు తీసుకెళ్లారని అన్నారు. తన ఎదుగుదలలో ఈ ప్రాంత ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలకు తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అయినా, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలైనా ఉచిత పథకాలను నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రజలకు ఉచితంగా అందించాల్సింది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలని వెంకయ్య నాయుడు అన్నారు. పేదలకు మాత్రమే అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వెంకయ్య నాయుడు అన్నారు. దేశ ఆర్థిక, మౌలిక రంగాల్లో పురోగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు.

# అంతమా? ఆరంభమా?

**సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్**

**అమరావతి, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, అప్పుల భారం, విద్యావంతుల ఉపాధి సమస్యలు, సామాన్యుల జీవన పరిస్థితులపై సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సామాజిక పరిస్థితులను ప్రశ్నిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. “అందరూ అందంగా పుడతారా? అందరికీ సమానమైన జీవన అవకాశాలు లభిస్తున్నాయా?” అని ప్రశ్నించిన ఆయన, ఒకవైపు ఆస్తిపాస్తులు, సంపద పెరుగుతున్నా మరోవైపు కనీస ఆహారం, నివాసం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వారు లక్షల్లో ఉన్నారని అన్నారు. ఇరుకు గదుల్లో, మురికివాడల్లో కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న కుటుంబాలు ఇంకా ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. కొందరు వాస్తు, దిశలు, అదృష్టాల గురించి చర్చిస్తూ జీవితాన్ని గడుపుతుంటే, మరికొందరు పూట గడవడం కోసం నిత్యం పోరాడుతున్నారని అన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక ఎంతో మంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా మారుతున్నారని, మరికొందరు తమ అర్హతలకు తగిన ఉద్యోగాలు దొరకక చిన్నచిన్న పనులు, ఊడిగ సేవలు చేస్తూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరింట్లో అడిగినా బీటెక్, బీఈడీ, బీడీఎస్ వంటి ఉన్నత విద్యా అర్హతలు కలిగిన వారు కనిపిస్తున్నారని, అయితే ఆ స్థాయిలో ఉపాధి అవకాశాలు మాత్రం కనిపించడం లేదన్నారు. ఏ ఊర్లో చూసినా కార్పొరేట్ కాలేజీల బస్సులు కనిపిస్తున్నా, విద్య పూర్తిచేసిన ప్రతి యువకుడి చేతికి ఉద్యోగం అందడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో నగరాలు, పట్టణాలు వెలుగులతో మెరిసిపోతున్నా పేదవాడి ఇంట్లో మాత్రం కనీస వెలుగు కూడా కష్టంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. “ఊరంతా దీపస్తంభాలే గాని పేదోడింట్లో పెట్రోమాక్స్ లైటే” అంటూ సామాజిక అసమానతను ఎత్తిచూపారు.



ఒకవైపు సంపద కొందరి చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, మరోవైపు అణగారిన వర్గాల ప్రజలు ఋణాల కోసం కార్యాలయాలు, బ్యాంకుల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. “కాలం మారిందని చెబుతూ బ్రతుకుతున్నాం.. కానీ ఆ మార్పు సామాన్యుడి జీవితంలో ఎంతవరకు కనిపిస్తోంది?” అని ప్రశ్నించిన డా. ఇమ్మానుయేల్, “ఓడలు బళ్లయ్యాయా? బళ్లు ఓడలయ్యాయా?” అంటూ సమాజంలోని ఆర్థిక పరిణామాలపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బంగారం ధరలు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ “ఔరా... బంగారం బంగాళాఖాతమంత!” అని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ అంకెల గారడీ కొనసాగుతోందని, గణాంకాల్లో అభివృద్ధి కనిపిస్తున్నప్పటికీ ఆ అభివృద్ధి పేద, మధ్యతరగతి ప్రజల కుటుంబాల్లో ఎంతవరకు ప్రతిఫలిస్తోందో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికాభివృద్ధి అంటే కేవలం గణాంకాలు పెరగడం కాదని, ఆకలి లేకుండా జీవించడం, విద్యకు అవకాశం కలగడం, అర్హతకు తగిన ఉద్యోగం లభించడం, అప్పుల ఊబి నుంచి బయటపడటం, గౌరవప్రదమైన జీవితం లభించడం నిజమైన అభివృద్ధికి కొలమానాలని అన్నారు. విద్యావంతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఉపాధి అవకాశాలు అదే స్థాయిలో పెరగకపోవడం భవిష్యత్‌లో తీవ్రమైన సామాజిక సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, అప్పుల భారం, విద్యా–ఉపాధి మధ్య పెరుగుతున్న అంతరం మానవ జీవితాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉందన్నారు. “అంతమా? ఆరంభమా? రాను రాను పెనుప్రమాదాల్లో మానవ జీవితం!” అంటూ ప్రస్తుత పరిస్థితులపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం వచ్చిందని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి జీవితం మెరుగుపడినప్పుడే అభివృద్ధికి అసలైన అర్థం ఉంటుందని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు, పాలకులు, మేధావులు, ప్రజాసంస్థలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీట్-పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు






**27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలి: సీఎస్ సంజయ్ జాజు**

**హన్మకొండ, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం వర్షాభావ పరిస్థితులు, నీట్--పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి సీపీ శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు నీట్--పీజీ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం చేపట్టాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు వంటి నిషేధిత వస్తువులను అనుమతించరాదన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎస్ తెలిపారు. ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితిని రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు. స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా ‘బ్రాండ్ తెలంగాణ’కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, డీఆర్వో శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీ-ఈ జేఏసీ పోరాటానికి సంపూర్ణ మద్దతు: మందకృష్ణ మాదిగ

**హన్మకొండ, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరాట కార్యక్రమాలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. హనుమకొండ జిల్లా పర్యటనకు వచ్చిన మందకృష్ణ మాదిగను టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ నాయకత్వంలో టీఎన్జీవో నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న, సెప్టెంబర్ 1న, సెప్టెంబర్ 10న నిర్వహించనున్న పోరాట కార్యక్రమాలను ఆకుల రాజేందర్ వివరించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా నాయకులు మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము నాయక్, లక్ష్మీ ప్రసాద్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ అశోక్, రాజేష్ ఖన్నా, కలకోట్ల భరత్, రాజీవ్, ప్రణయ్, పృథ్వీ, అశోక్, సుధాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మక ఆలోచన, విమర్శనాత్మక విశ్లేషణపై విద్యార్థులకు శిక్షణ





**వరంగల్, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**


విద్యార్థుల్లో వ్యూహాత్మక ఆలోచన, విమర్శనాత్మక విశ్లేషణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు కాకతీయ విశ్వవిద్యాలయంలోని కే-హబ్, హైదరాబాద్ టీ-హబ్ సహకారంతో నిర్వహిస్తున్న స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్.డి.పి)లో భాగంగా మూడో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో కే-హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సలహాదారు, కన్సల్టెంట్, శిక్షకుడు, కోచ్, మోటివేషనల్ స్పీకర్, వ్యాపారవేత్త బిందు మాధవ్ విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బిందు మాధవ్ మాట్లాడుతూ సంస్థలు తమ లక్ష్యాలను సాధించడంలో వ్యూహాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక దృక్పథం, సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళికలు కీలకమని వివరించారు. వ్యూహాత్మక సమన్వయం, సమస్య పరిష్కారం, బృందంగా పనిచేయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రాక్టికల్ వ్యాయామాలు, వాస్తవ పరిస్థితులకు సంబంధించిన సమస్యలపై చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. ఇంటరాక్టివ్ పద్ధతిలో సంక్లిష్ట సమస్యలను విశ్లేషించడం, పరిష్కార మార్గాలను గుర్తించడం, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం వంటి నైపుణ్యాలను అభ్యసించారు. కార్యక్రమం ముగింపులో నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్ పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో వ్యూహాత్మక ఆలోచనా విధానాన్ని అన్వయించుకునేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కే-హబ్ జాయింట్ డైరెక్టర్లు సిద్ధార్థ, బొల్లం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారంలో మీ సేవ, ఆధార్ కేంద్రాల తనిఖీలు

**అక్రమ దందాలకు పాల్పడితే సహించబోము: తహశీల్దార్ జగదీశ్వర్**

**అధిక రుసుము వసూలు చేస్తే సస్పెన్షన్‌తో పాటు జరిమానా: ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**






**ములుగు, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మీ సేవ, ఆధార్ కేంద్రాలను తహశీల్దార్ జగదీశ్వర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లు కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఇటీవల మీ సేవ కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నారంటూ పలు పత్రికలు, న్యూస్ చానళ్లలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రాల నిర్వాహకులను అధికారులు తీవ్రంగా హెచ్చరించారు. నిర్ణీత రేట్ చార్ట్ ప్రకారమే ప్రజల నుంచి రుసుము వసూలు చేయాలని, అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోరాదని స్పష్టం చేశారు. అధిక రుసుము వసూలు చేసినట్లు తేలితే సంబంధిత కేంద్రంపై సస్పెన్షన్‌తో పాటు జరిమానా విధిస్తామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. మీ సేవ కేంద్రాలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఈ.ఎస్.డి మార్గదర్శకాల ప్రకారం సేవలు అందించాలని అధికారులు సూచించారు. కేంద్రాల్లో తప్పనిసరిగా సిటిజన్ చార్టర్, భూభారతి సంబంధిత ఫ్లెక్సీలు, మీ సేవ లోగోతో పాటు తహశీల్దార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, పరిష్కారం కాల్ సెంటర్ల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. కళ్యాణలక్ష్మి, యూడిఐడి (సదరం), జనన, మరణ ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. మీ సేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన మీ సేవతో పాటు ఇతర ఆన్‌లైన్ సేవలను సక్రమంగా అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే అధికంగా దరఖాస్తుదారుల నుంచి వసూలు చేస్తే సంబంధిత మీ సేవ కేంద్రంపై కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ జగదీశ్వర్ హెచ్చరించారు. అక్రమ దందాలకు పాల్పడితే ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మీ సేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్‌తో పాటు మీ సేవ, ఆధార్ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి






**వరంగల్, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. వృక్ష సంపద తగ్గిపోవడం వల్ల వాతావరణ మార్పులు చోటుచేసుకుని సకాలంలో వర్షాలు కురవకపోవడానికి కారణమవుతోందన్నారు. చెట్లు మానవ మనుగడకు ఎంతో అవసరమని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా పెంచాలని కోరారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని, చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గడంతో పాటు సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ సెక్యూరిటీ కాంట్రాక్టు తెలంగాణ ఏజెన్సీకే ఇవ్వాలి



**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డుల కాంట్రాక్టును ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఏజెన్సీకి కాకుండా తెలంగాణ ప్రాంతానికి చెందిన అర్హత కలిగిన సెక్యూరిటీ ఏజెన్సీకి ఇవ్వాలని తెలంగాణ విద్యార్థి సంఘం ప్రతినిధులు, బహుజన సంఘర్షణ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డుల కాంట్రాక్టును ఆంధ్ర రుద్ర ఏజెన్సీకి అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయనే సమాచారంతో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్, బహుజన సంఘర్షణ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్ ఆధ్వర్యంలో నాయకులు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ అని, ఇక్కడ సెక్యూరిటీ సిబ్బంది నియామకంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన అర్హత కలిగిన భద్రతా సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణలో అనేక భద్రతా సంస్థలు అర్హతలు, అనుభవం కలిగి ఉన్నప్పటికీ స్థానిక సంస్థలకు అవకాశం ఇవ్వకుండా ఇతర ప్రాంతానికి చెందిన సంస్థకు కాంట్రాక్టు అప్పగిస్తే స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. సెక్యూరిటీ కాంట్రాక్టు విషయంలో పారదర్శకంగా, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ నిర్వహించాలని, అర్హత కలిగిన తెలంగాణ ప్రాంత భద్రతా సంస్థలకు సముచిత అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా న్యాయబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ భద్రతా వ్యవస్థలో తెలంగాణ ప్రాంత యువతకు, స్థానిక భద్రతా సంస్థలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆంధ్ర ప్రాంత సంస్థకు కాకుండా అర్హత కలిగిన తెలంగాణ ప్రాంత సంస్థకు అవకాశం ఇవ్వాలని నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసి, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజ్ ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 200 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

### నియామక పత్రాలు అందజేసిన పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు




**హన్మకొండ, 25 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలోని సెనెట్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 350 మంది విద్యార్థులు పాల్గొనగా, 200 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్, నిర్మాణ్ ఓఆర్‌జీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు అధ్యక్షతన ఈ నియామక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే. అనితా రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక ప్రారంభ వేతనం రూ.2.50 లక్షల నుంచి రూ.3.30 లక్షల వరకు ఉంటుందని ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు తెలిపారు. ఈ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో హన్మకొండ ఏ అండ్ సీ సొల్యూషన్స్, దీషా టాక్సేషన్, లెన్స్‌కార్ట్, క్యూస్ కార్ప్, రిజల్ట్ సీయెక్స్, అపోలో వెల్‌నెస్, ఫ్యూజెస్, మహీంద్రా, ఐ ప్రాసెస్ తదితర సంస్థలు పాల్గొని విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ నిరంతరం కృషి చేస్తోందని డాక్టర్ చిర్రా రాజు పేర్కొన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.


## కేయూలో ఘనంగా ఈ. పాణి పదవీ విరమణ కార్యక్రమం



**వరంగల్, 15 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం సుబేదారిలోని పీజీ కళాశాల గ్రంథాలయంలో బుక్ కీపర్‌గా విధులు నిర్వహించిన ఈ. పాణి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆర్ట్స్ కళాశాల ఎన్జీఓ అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేయూ రిజిస్ట్రార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ పి. నిర్మల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఈ. పాణి సేవలు ప్రశంసనీయమని అన్నారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, అనంతర జీవితం కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ. పాణిని ఘనంగా సత్కరించి, ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోధనేతర ఉద్యోగ సంఘం నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్జీఓ అధ్యక్షుడు బూరా నవీన్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ తిరుపతి, క్లాస్ ఫోర్త్ జనరల్ సెక్రటరీ బొక్కా మోగిలి, గెస్టెడ్ సంఘం బాధ్యులు డాక్టర్ సుజాత, డాక్టర్ కోలాశంకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి రుచికరమైన భోజనం అందించిన కాకతీయ క్యాంటీన్ యాజమాన్యాన్ని ఉద్యోగ సంఘం నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి





**వరంగల్, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం--పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్), అటవీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాగునీటి ప్రాజెక్టుల పరిధిలోని పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్ ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని వేగవంతంగా పూర్తి చేయాలని, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు

## లారీ క్లీనర్ అదృశ్యం.. హసన్‌పర్తి పోలీసుల దర్యాప్తు

**హసన్‌పర్తి, 25 ఆగస్టు 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ క్లీనర్ అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామానికి చెందిన కొమ్ముకూరి రమేష్ (42) లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. టాటా ఎల్‌పి లారీ నంబర్ ఏపీ 16 టిఈ 6499పై క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ఆగస్టు 22న తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో హసన్‌పర్తి పరిధిలోని ఎస్.ఆర్. కందిగట్ల--అనంతసాగర్ రోడ్డు మార్గంలో లారీని నిలిపిన సమయంలో మలవిసర్జనకు వెళ్తున్నానని డ్రైవర్ వేము ఈశ్వరరావు (47)కు చెప్పి అక్కడి నుంచి వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో డ్రైవర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా రమేష్ ఆచూకీ లభించలేదు. ఉదయం 11 గంటల వరకు వేచి చూసినప్పటికీ ఫలితం లేకపోవడంతో డ్రైవర్ ప్రకాశం జిల్లాకు వెళ్లిపోయాడు. మరోవైపు రమేష్ ఇంటికి చేరకపోవడంతో అతని కుమారుడు కొమ్ముకూరి రోషన్ కుమార్ బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో హసన్‌పర్తి పోలీసులను ఆశ్రయించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి రమేష్ అదృశ్యంపై దర్యాప్తు ప్రారంభించారు.



అదృశ్యమైన రమేష్ సుమారు 5 అడుగుల 4 అంగుళాల ఎత్తు, తెల్లని వర్ణం కలిగి ఉంటాడని, అదృశ్యమైన సమయంలో ఎరుపు, నలుపు రంగుల గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. రమేష్ ఆచూకీ తెలిసిన వారు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ 8712685015, ఎస్ఐ 8712685098 లేదా కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లు 6309284150, 7780265289కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# మాలల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం

**సెప్టెంబర్ 7న రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలి: మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు**

**ఐనవోలు, 25 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

మాలలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని తమ హక్కులను సాధించుకోవాలంటే మాలలు, మాల ఉపకులాల ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు పిలుపునిచ్చారు. మంగళవారం ఐలోని మండలంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఐలోని, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాలకు చెందిన మాలలు, మాల ఉపకులాల బంధువులు, నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, పెద్దలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మూడు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మాల బంధువులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మన్నె బాబురావు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం కారణంగా మాలలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాల సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కొంతమంది నాయకులు మాత్రమే పోరాడితే సరిపోదని, ప్రతి మాల కుటుంబం, ప్రతి మాల ఉపకులాల కుటుంబం ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత భవిష్యత్తు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన అంశం కావడంతో హక్కుల పరిరక్షణ కోసం గ్రామస్థాయి నుంచే ఐక్య కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాల సమాజాన్ని చైతన్యవంతం చేయాలని సూచించారు. మాలల హక్కుల సాధన కోసం చేపడుతున్న పోరాటం కేవలం ప్రస్తుత తరానికి సంబంధించినది కాదని, భావితరాల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని మన్నె బాబురావు పేర్కొన్నారు. మన పిల్లలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు అందాలంటే హక్కుల కోసం ఇప్పటి నుంచే ఐక్యంగా పోరాడాలని అన్నారు. మాలలు, మాల ఉపకులాల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాలలకు జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ, హక్కుల సాధన కోసం సెప్టెంబర్ 7వ తేదీన చేపట్టనున్న రిలే నిరాహార దీక్షను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఐలోని, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి మాలలు, మాల ఉపకులాల బంధువులు, యువత, మహిళలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి రిలే నిరాహార దీక్షలో పాల్గొనాలని కోరారు. ప్రతి గ్రామ నాయకుడు ప్రత్యేక బాధ్యత తీసుకుని గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రోస్టర్ విధానం వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటింటికీ సమాచారం అందించి సెప్టెంబర్ 7 ఉద్యమాన్ని పెద్ద ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 7న జరిగే రిలే నిరాహార దీక్షను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా మాలల హక్కుల సాధనకు సంబంధించిన ఐక్య ఉద్యమంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మాలల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఐక్యతతోనే సమస్యలను ఎదుర్కొని హక్కులను సాధించుకోగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లం రాజ్‌కుమార్, గొర్రె రమేష్, కాలేశ్వరం రామన్న, ఎం. రాజు, అంకేశ్వరపు రాంచందర్ రావు, అంకుష్ రవి, పసరగొండ రాజశేఖర్, కడారి కుమార్, యాడాల జగపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే మూడు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, పెద్దలు, మాల మరియు మాల ఉపకులాల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశం ముగింపులో "మన హక్కుల కోసం మనమే ముందుకు రావాలి -- మన ఐక్యతే మన బలం" అనే నినాదంతో సెప్టెంబర్ 7న జరిగే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# పెళ్లి చేసి తనను బలి పశువు చేశారు

**జోగి కుమారుడికి అనేక సమస్యలు ఉన్నాయి**
**పెళ్లికి ముందు వాటిని దాచి పెట్టారు**
**వారు క్రైస్తవం అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు**
**మీడియా సమావేశంలో మమేఘన వెల్లడి**

**విజయవాడ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం మరో మలుపు తిరిగింది. జోగి రమేష్ సోమవారం తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ మీడియా ముందుకు వచ్చిన మరుసటి రోజే ఆయన కోడలు మేఘన విలేకరుల సమావేశం నిర్వహించి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే మీడియా ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. 2025 మేలో జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌తో తన వివాహం జరిగిందని మేఘన తెలిపారు. తండ్రి తన సంతోషం కోసం ఎంతో కష్టపడి పెళ్లి చేశారని, జోగి రమేష్‌పై నమ్మకంతో తమ కుటుంబం తనను వారి ఇంటి కోడలిగా పంపిందని చెప్పారు. అయితే పెళ్లయిన కొద్దిరోజులకే తనను ఇబ్బందులకు గురిచేయడం ప్రారంభించారని ఆరోపించారు. రాజీవ్‌కు ఉన్న సమస్యలు కుటుంబ సభ్యులకు ముందే తెలుసని, అయినప్పటికీ తనతో వివాహం చేయడం అన్యాయమని అన్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగానే విడిపోయామని జోగి రమేష్ చెబుతున్నారని, అసలు తమ మధ్య ఎలాంటి గొడవ జరిగిందో ఆయన చెప్పాలని మేఘన డిమాండ్ చేశారు. వాస్తవాలను పక్కదారి పట్టించేందుకే జోగి రమేష్ మీడియా ముందుకు వచ్చారని ఆరోపించారు. వివాహం అనంతరం ఎదురైన ఇబ్బందులను తన మామ, అత్తకు వివరించానని మేఘన తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధించారని జోగి రమేష్ కోడలు మేఘన ఆరోపించారు. రాజకీయ పలుకుబడి ఉందని, తాము చెప్పినట్లే వినాలని బెదిరించారని చెప్పారు. అదనపు కట్నం తీసుకొస్తేనే భర్త తనను సంతోషంగా చూస్తాడని అత్త చెప్పేవారని ఆరోపించారు. తన పెళ్లికి ముందు హిందువులమని చెప్పి వివాహం చేశారని, అయితే అత్తింటి కుటుంబం క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్న విషయం తనకు ముందుగా చెప్పలేదని మేఘన ఆరోపించారు. చిన్ననాటి నుంచి హిందూ సంప్రదాయాల ప్రకారం పూజలు చేసుకోవడం తనకు అలవాటని, అత్తింట్లో పూజ చేసుకునే సమయంలో తనను అడ్డుకున్నారని చెప్పారు. దేవుళ్ల ఫొటోలు పెట్టుకుని పూజ చేస్తుండగా అడ్డుకుని, హారతి, అగరుబత్తీలు లాక్కుని పడేశారని, తనపై దాడి చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలు వ్యక్తిగతమైనవేనని, అయితే వాటి గురించి ముందే వాస్తవాలు చెప్పకుండా వివాహం చేయడం మోసం కాదా అని ప్రశ్నించారు. తనపై జోగి రమేష్ కుటుంబం తప్పుడు ప్రచారం చేస్తోందని మేఘన ఆరోపించారు. తాను ఎవరినైనా కలిస్తే రాజకీయంగా ఎవరో నడిపిస్తున్నారని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన వద్ద ఇంకా చాలా ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని చెప్పారు. మేఘన తండ్రి అనంతకృష్ణ గౌడ్ కూడా జోగి రమేష్ కుటుంబంపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమది రాజకీయ కుటుంబం కాదని, వ్యాపార కుటుంబమని చెప్పారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, తన కుమార్తె జీవితాన్ని నాశనం చేశారని ఆరోపించారు. రాజీవ్‌కు ఉన్న సమస్యలు ముందే తెలిసి ఉంటే ఎందుకు వివాహం చేశారో జోగి రమేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించేందుకు తాము పలుమార్లు ప్రయత్నించినా సానుకూల స్పందన రాలేదన్నారు. పెళ్లయిన కొద్దికాలానికే విడాకుల పిటిషన్ దాఖలు చేయడం వారి వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. తన కుమార్తెకు న్యాయం చేసి ప్రశాంతమైన జీవితం కల్పించాలని అనంతకృష్ణ గౌడ్ కోరారు. న్యాయం జరగకపోతే జోగి రమేష్ ఇంటి ముందు కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేస్తామని, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను కలిసి న్యాయం చేయాలని కోరతామని తెలిపారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించా లని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడు దల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నా రు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య మంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధి తుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభు త్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమిషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమిషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తప్పు చేసింది ప్రభుత్వం అయితే, దానిని సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో సామాన్యులు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని నిలదీశారు. 58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి స్పిం÷-రగ్ ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ంలో చేర్చడం తుగ్లక్ చర్య కాక మరేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పిం÷-రగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, ఎ÷-లాట్‌కు రూ.30 వేలు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగా వాపోతున్నారని తెలిపారు. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను 22ంలో పెట్టారని, దీనివల్ల రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్ కనెక్షన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

**స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

**తాజాగా తులనికి రూ 220 మాత్రమే తగ్గుదల**


**అంతర్జాతీయ ఒడిదుడుకుల పేరుతో కొనసాగుతున్న ధరలు**

**ముంబై,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

పసిడి ప్రియులకు మంగళవారం స్వల్ప ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతున్న బంగారం ధరలకు నేడు బ్రేక్ పడింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.220 తగ్గి రూ.1,63,750కు చేరగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.1,50,100 వద్ద ఉంది. అయితే ఈ తగ్గుదల చూసి బంగారం ధరలు దిగివస్తున్నాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆగస్టు 16 నుంచి 25 వరకు కేవలం పది రోజుల్లోనే 24కె బంగారం 10 గ్రాములకు రూ.8,620, 22కె బంగారం రూ.7,900 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఇదే తరహా పరిణామం కనిపించింది. మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయిని తాకిన తర్వాత స్పాట్ గోల్డ్ మంగళవారం కొద్దిగా వెనక్కి వచ్చింది. ఆగస్టు 25న దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం 24ఐ బంగారం గ్రాము ధర రూ.16,375. అంటే 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,63,750. 22ఐ బంగారం గ్రాము రూ.15,010, 10 గ్రాములకు రూ.1,50,100గా ఉంది. గత పదిరోజుల గణాంకాలను చూస్తే ఆగస్టు 20న ఒక్కరోజే 24 కె బంగారం గ్రాముకు రూ.430, 22కె బంగారం గ్రాముకు రూ.395 చొప్పున పెరిగింది. ఆగస్టు 21, 22, 24 తేదీల్లోనూ పెరుగుదల కొనసాగింది. అందుకే ఆగస్టు 25న కనిపించిన రూ.22, రూ.20 తగ్గుదల పెద్ద ట్రెండ్‌ను మార్చినట్లు చెప్పలేం. ఇతర మార్కెట్ డేటా కూడా బంగారం బలమైన అప్‌ట్రెండ్‌లో ఉన్న విషయాన్ని సూచిస్తోంది. ఆగస్టు 3న 24కె బంగారం 10 గ్రాములకు రూ.1,41,155 వద్ద కనిష్ఠంగా ఉండగా, ఆగస్టు 25 నాటికి రూ.1,63,437 స్థాయికి చేరింది. అంటే ఆగస్టులో ఇప్పటివరకు దాదాపు 15.8 శాతం పెరుగుదల నమోదైంది. 22ఐలోనూ దాదాపు ఇదే స్థాయి పెరుగుదల కనిపించింది. అయితే వేర్వేరు వెబ్‌సైట్లు, బులియన్ మార్కెట్‌లు, నగల దుకాణాలు అప్‌డేట్ చేసే సమయం, పన్నులు, స్థానిక ప్రీమియం వంటి కారణాలతో ఒకే రోజున చూపించే ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో 24కె బంగారం గ్రాము ధర సుమారు రూ.16,375గా ఉంది. చెన్నైలో రూ.16,398, ఢిల్లీలో రూ.16,390, వడోదర,అహ్మదాబాద్‌లో రూ.16,380గా ఉంది. 22ఐలోనూ నగరాల మధ్య స్వల్ప తేడాలే కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరల మార్పులకు అంతర్జాతీయ ధరల పెరుగుదలతో పాటు డాలర్ కదలికలు, అమెరికా బాండ్ ఈల్డ్స్, సురక్షిత పెట్టుబడుల వైపు డిమాండ్ వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 24న అమెరికా దీర్ఘకాలిక రుణాల బైబ్యాక్ ప్రణాళిక, బాండ్ ఈల్డ్స్?డాలర్‌లో తగ్గుదల వంటి పరిణామాలు బంగారం ధరకు మద్దతుగా నిలిచాయి. అంతర్జాతీయంగా బంగారం మంగళవారం మూడు నెలల గరిష్ఠాన్ని తాకిన తర్వాత స్వల్పంగా వెనక్కి వచ్చింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు శ్రీ4,640.39 వద్ద ఉంది. అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడ్ చైర్ కెవిన్ వార్ష్ జాక్సన్ హోల్ ప్రసంగం తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ధరల్లో వేగవంతమైన హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది.ఇప్పుడు చాలామంది మొబైల్ యాప్స్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. డిజిటల్ గోల్డ్ ధర సాధారణంగా అంతర్జాతీయ స్పాట్ ధర, దేశీయ బులియన్ ధర, రూపాయి మారకం విలువ, ప్లాట్‌ఫామ్ ప్రైసింగ్ వంటి అంశాల ఆధారంగా మారుతుంది. అందువల్ల ఒక యాప్‌లో కనిపించే కొనుగోలు ధర, విక్రయ ధర నగల షాపు రేటుతో అచ్చం ఒకేలా ఉండకపోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ గోల్డ్‌లో మేకింగ్ ఛార్జీలు ఉండకపోయినా, కొనుగోలు,విక్రయ ధరల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తిగా చూడటం మంచిది. గతపది రోజుల గణాంకాలు స్పష్టమైన పెరుగుదల చూపుతున్నాయి. . నిపుణుల అంచనా ప్రకారం అంతర్జాతీయ బంగారం 4,500 స్థాయిని దాటి 4,600 వైపు కదిలే అవకాశం ఉందని అంచనా ఉంది.

# ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం

**కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ**




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తంలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

# నేడు విడుదలవుతున్న టాక్సిక్

**టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి**




కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.

# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్



**ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్**

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.

# దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947

**పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం**

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదుర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

